# జూబ్లీహిల్స్ గెలుపుతో...
# ప్రజాపాలన బలపడింది



**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు - తుమ్మల**

**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజాజ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి, ప్రజా పాలన ప్రభుత్వానికి ఉన్న విశ్వాసానికి ప్రతీక అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, వ్యవసాయ బలోపేతం

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 15 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 9



# డ్రగ్స్ పై యుద్ధం...
# కొనసాగుతూనే ఉంటుంది

- చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం ముగింపు కార్యక్రమం
- పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- పాల్గొన్న జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు

## ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి ):** ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 వ తేదీ నుండి నంబర్ 14 వరకు నెల రోజుల పాటు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ముగిస్తూ కొత్తగూడెం పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీని నిర్వహించారు.లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో స్థానికులు,విద్యార్థులు,ప్రజాప్రతినిదులు,పుర ప్రముఖులు తదితరులు బారీ సంఖ్యలో పాల్గొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా నిర్వహించిన "చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం" అవగాహనా కార్యక్రమాల ముగింపు సభ జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా జడ్జి పాటిల్ వసంత్,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు పాల్గొన్నారు.ఈ నెల రోజుల ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షించడం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం.జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు,కళాశాలల్లో పోలీసు అధికారులు,సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు,ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

మిగతా 2 లో...

# అటవీ సంరక్షణ...
# అందరి బాధ్యత

- గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం
- జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజాజ్యోతి:** అటవీ భూముల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని అన్నారు, జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల

మిగతా 2 లో...

# జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

- దమ్మపేటలో వరుసగా అభివృద్ధి పనుల ప్రారంభాలు



**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో దమ్మపేట పట్టణంలో విశేష సంతోషం వ్యక్తమైంది. పట్టణ కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరి బాణసంచా కాల్చి ఆనందోత్సాహాలతో విజయోత్సవాలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను

మిగతా 2 లో...

# బాలల దినోత్సవ సందర్భంగా బీసీ హాస్టల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, నవంబర్14, ప్రజా జ్యోతి:** బాలల దినోత్సవం సందర్భంగా టేకులపల్లి బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,కళాశాల నందు ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై, ముందుగా విద్యార్థులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి, నేటి బాలలే రేపటి పౌరులు, తల్లి తండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్నారు,రైతు బిడ్డలు, వివిధ రకాల వృత్తి చేసి మిమల్ని చదివిస్తున్నారు. చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి, చదువే మిమల్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లి మీకు మీ తల్లితండ్రులకు

మిగతా 2 లో...

## బాలల దినోత్సవ సందర్భంగా బీసీ హాస్టల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం



(మొదటి పేజీ తరువాయి... )

సమాజంలో ఒక గొప్ప గౌరవాన్ని సంపాదిస్తుంది. క్రమశిక్షణ అనేది చాలా అవసరం పట్టుదలతో కృషి చేస్తే అసాధ్యం అనేది ఉండదు, సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నేను ఈరోజు ఒక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నానంటే క్రమశిక్షణ, పట్టుదల ఒక కారణం. ఇవన్నీ మిలో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ,టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై రాజేందర్ , బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్, భద్రు,బానోత్ రవి,పుణ్యా, నవీన్, కుమార్, భూక్యా సర్దార్,శేఖర్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



(మొదటి పేజీ తరువాయి... )

ఎమ్మెల్యే జారే లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ విజయం ప్రజల ఆశీస్సుల ఫలితమని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జారే తెలిపారు.తదుపరి భాగంగా మారప్పగూడెం, పెద్దగొల్లగూడెం, దమ్మపేట పట్టణ కేంద్రం సహా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొండివర్రే కాలనీలో పంచాయతీ భవనం, నాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్న నమ్మకాన్ని ప్రజలకు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపుతో ప్రజా పాలన బలపడింది – మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి... )

, సంక్షేమ పథకాల విస్తరణ దిశగా నిరంతరం కృషి చేస్తోందని, ఈ విజయం ప్రజల మద్దతు మళ్లీ రుజువు చేసిందని అన్నారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ—— "జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజా పాలన ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చారు. మీ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా ప్రభుత్వ బాధ్యత. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రాధాన్యతగా పనిచేస్తాం" అని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ తొలి కర్తవ్యమని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిస్తూ—— "మీరు చూపిన విశ్వాసానికి ధన్యవాదాలు. ఈ గెలుపు మీది. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం. మీ ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మీతోనే ఉంటుంది" అని అన్నారు. కార్యకర్తల త్యాగం ఫలించింది – మంత్రి ప్రశంసలు... జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు చూపిన కృషిని మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు. "గెలుపు కోసం రాత్రింబగళ్లు శ్రమించిన కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు. కార్యకర్తల అఖండ శ్రమ, పార్టీ పట్ల నిబద్ధతే ఈ విజయానికి పునాది" అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

### ♦ విజేత నవీన్ యాదవ్ కు మంత్రి అభినందనలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ——నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై మరింత దృష్టి పెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. "నవీన్ యాదవ్ యువ నాయకుడు. ప్రజల కోసం కట్టుబడి పనిచేసే అవకాశం ఈ గెలుపు ఇచ్చింది. అభివృద్ధికి ఇది కొత్త ఆరంభం" అని పేర్కొన్నారు.

# డ్రగ్స్ పై యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి... )





నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, యువత ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులను ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేశారు.ఈ ముగింపు సభలో సుమారుగా 5000 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరికీ ఆయా స్కూల్లు,కళాశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి అలరించారు.చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం ముగింపు సభలో జిల్లా ఎస్పీ, కలెక్టర్, జిల్లా జడ్జి మాట్లాడురు. జిల్లా జడ్జి డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని,ఇది సామాజిక రుగ్మత అని,దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు,స్వచ్ఛంద సంస్థలకు, జిల్లా ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రిగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని,డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ప్రభుత్వ యంత్రాంగం తరఫున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను,అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క ఆవశ్యకతను వివరించారు.నెల రోజుల పాటు ఎస్పీ సారథ్యంలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను మరియు చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను,విద్యార్థులను అభినందించారు.డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని,ఇది సామాజిక,ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు.డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం (విద్య, వైద్యం, సంక్షేమం) చురుగ్గా పాల్గొనాలని,జిల్లాలోని విద్యా సంస్థలు మరియు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని,అనుమానాస్పద కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు,కళలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స మరియు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు,నేరస్తులకు విధించే శిక్షలు మరియు న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు. డ్రగ్స్ తయారీ,సరఫరా,విక్రయం మరియు వాడకం అనేది క్షమించరాని నేరం అని,ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు,భారీ జరిమానాలు ఉంటాయని యువతకు సూచించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు,ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్,అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా రవాణాధికారి వెంకటరమణ ,సూపరింటెండెంట్ జానయ్య,మున్సిపల్ కమీషనర్ సుజాత,డిఎస్పీలు రెహమాన్,చంద్రభాను,రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,మల్లయ్య స్వామి,అశోక్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు.ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని , జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్ లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్ లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు ₹2000 వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఏకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పాల్వంచలో ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి అస్మిత లీగ్ పోటీలు

- పోటీలను ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ
- గిరిజన విద్యార్థులను ఒలంపిక్ క్రీడలకు సిద్ధం చేయటమే అస్మిత లీగ్ ఉద్దేశం
- జిల్లా అథ్లెట్ సెక్రెటరీ
- మహేందర్
- విజేతలకు బహుమతులు అందజేసిన డి వై అండ్ ఎస్ ఓ




**కొత్తగూడెం కలెక్టరేట్ , నవంబర్ 14, ప్రజా జ్యోతి :** పాల్వంచ పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ కాలనీ లో గల మినీ స్టేడియంలో జిల్లాస్థాయి అస్మిత లీగల్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ పోటీలను ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు , ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు క్రీడల వైపు మరింత దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల మహిళలు క్రికెట్‌లో వరల్డ్ కప్ గెలిచిన విషయాన్ని గుర్తుచేశారు. అదే విధంగా అథ్లెటిక్స్‌లో కూడా భారతదేశానికి మంచి పతకాలు తీసుకురావాలని సూచించారు.అనంతరం జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ అస్మిత అనగా స్పోర్ట్స్ మైల్ స్టోన్ ఇన్స్పిరేషన్ ఉమెన్ త్రో యాక్షన్ అని తెలిపారు. కేలో ఇండియా గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వరకు తీర్చిదిద్దాలన్న సంకల్పంతో స్పోర్ట్స్ అథారిటీ ఇండియన్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే క్రీడలకు అండర్ 14,16 పిల్లలకు పది సంవత్సరాలు ట్రైనింగ్ ఇస్తూ ఒలంపిక్ క్రీడలకు సంసిద్ధం చేయడానికి అస్మిత అనేది ఏర్పడిందని , అస్మిత ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రాంతం పల్లె పల్లకి చేరాలని వారి క్రీడా నైపుణ్యతను వెలికితీయటానికి ఈ క్రీడా టోర్నమెంట్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అథ్లెట్ సెక్రటరీ మహేందర్ అథ్లెట్ కోచ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందన్నారు, అస్మిత అబ్జర్వర్ టీం వినోద్, సునంద కోరి ఏర్పాట్లు పట్ల సంతోషం వ్యక్తం చేశారు , అండర్ 14 అండర్ 16 విభాగాలలో 60 మీటర్స్, 600 మీటర్స్, జావలిన్ త్రో, డిస్క్ త్రో , షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ విజేతలకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డి బహుమతులను అందజేశారు ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు అనంతరాములు, గిరిజన సంఘ నాయకులు ఆరం ప్రశాంత్, టెక్నికల్ ఆఫీసర్ పీ నవ్య, రాణి, రాజేశ్వరి, ఎం పవన్, సోమరాజు, అథ్లెట్ కోచ్ ఎర్రయ్య, అక్బర్ ,మల్లికార్జున్, వివిధ స్కూల్ పీటీలు పీడీలు పాల్గొన్నారు.

## పుస్తకాలే విద్యార్థుల భవిష్యత్‌కు దారి చూపుతాయి : నాగరాజ శేఖర్



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట, రజబలినగర్ పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు నిర్వహించిన తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలను పరిశీలించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై విద్యార్థుల విద్యార్జన పురోగతిని తెలుసుకోవాలని సూచించారు.ఎర్రగుంట కార్యక్రమం అనంతరం రజబలినగర్ గుతికోయ ఆవాస ప్రాంతంలోని మండల పరిషత్ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్‌తో కలిసి సందర్శించారు. అక్కడ బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కేక్ కట్ చేసి, డ్రాయింగ్ పుస్తకాలు, రంగు పెన్సిల్లులు, లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజ శేఖర్ మాట్లాడుతూ, “నెహ్రూలాగా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి” అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని అనేక పాఠశాలో స్వయం పాలనా దినోత్సవం విజయవంతంగా నిర్వహించబడిందని శాఖాధికారి ఆనంద కుమార్ తెలిపారు.కార్యక్రమాల్లో ఎర్రగుంట తల్లిదండ్రులు, రజబలినగర్ ఆవాస నివాసి మహేశ్, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావు, లకవాత్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరెల వేలంపాట

**జూలూరుపాడు నవంబర్ 14 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు. పాపకొల్లు గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలను ఈ నెల 21– 11 –2025న ఉదయం 10గంటలకు దేవాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలియజేస్తున్నారు. కావున ఆసక్తి గల భక్తులు వేలంపాటలో పాల్గొని అమ్మవారికు ఇచ్చిన కాటన్ మరియు సిల్క్ చీరలను బహిరంగ వేలంలో వేలంపాట ద్వారా దక్కించుకొవాలాని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని . అదే రోజు దేవస్థానం హుండీ కూడా ప్రారంభిస్తారని దేవస్థానం ఈవో శేషయ్య తెలియజేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

- ప్రారంభించిన జీల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి.
- సొంత ఇంటి కల నెరవేరింది. లబ్ధిదారుడు రవి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.



**జూలూరుపాడునవంబర్ 14 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పైలెట్ ప్రాజెక్టుగా 85 ఇండ్లను మంజూరు చేసింది. కొందరు లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అనంతరం కు చెందిన స్థానం రవి నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించి గృహప్రవేశని కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ కృషితో మంజూరు అయ్యాయని ఈ క్రమంలో వెంకట్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించి గృహప్రవేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు తోపాటు అనంతారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు, కొర్సామేష్, పోగుల నరసింహారావు, గణప శ్రీకాంత్ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుంపెన పిఏసిఎస్‌లో సహకార వారోత్సవాల ప్రారంభం




**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11, ప్రజా జ్యోతి:** గుంపెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు సహకార జెండా ఎగరవేశారు.కార్యక్రమంలో డైరెక్టర్లు పోట్రు వెంకటేశ్వరావు, గాలం కాటమరాజు, దావా వెంకట రామయ్య, సంఘ సెక్రటరీ కె. శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీపై అధికారులు వివరాలు తెలియజేశారు. సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ రైతుల ఆర్థికస్థితి మెరుగవుతుందని మాట్లాడారు. రైతులు సంఘాన్ని మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 14 నుంచి 20 వరకు వివిధ కార్యక్రమాలతో సహకార వారోత్సవాలు కొనసాగనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

## 16న భద్రాద్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఉత్సవం



**భద్రాచలం టౌన్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తీక వన సమారాధన కార్యక్రమం చర్ల రోడ్ లోని మేడువాయి గ్రామంలో రాజు గారి తోటలో నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం చైర్మన్ యశోద నగేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వన సమారాధనలో పూజా కార్యక్రమం, అల్పాహారం, సాంస్కృతిక, సన్మాన కార్యక్రమాలు, అతిథుల సందేశం, మధ్యాహ్న భోజనం, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనలో డివిజన్ లో ఉన్న ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా మరుగు దొడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన



**టేకులపల్లి,నవంబర్14,ప్రజాజ్యోతి:** మండలంలో సంత ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో నిర్మిస్తున్న ప్రజా మరుగు దొడ్ల నిర్మాణాన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన,ఎంపీడీవో బైరు మల్లేశ్వరితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ నిర్మాణమును త్వరగా పూర్తి చేయించి వాడుకులోకి తీసుకొని రావాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏపీవో శ్రీనివాస్,ఈసీ తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా పాల్ రాజ్ జయంతి వేడుకలు

- ♦ విజయవంతమైన మెడికల్ క్యాంపు
- ♦ 250 మందికి పరీక్షలు ,మందులు అందజేత
- ♦ క్యాంపులో పాల్గొన్న నేతాజీ,రాధా హాస్పిటల్స్

**భద్రచలం టౌన్ నవంబర్ 14(ప్రజాజ్యోతి) :** పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్,వేమూరు మాజీ శాసనసభ్యులు దివంగత డాక్టర్ సతీష్ పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు క్రాంతి విద్యాలయం డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్ రాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్రాంతివిద్యాలయంలో నేతాజీ హాస్పిటల్, రాధా హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు నందు ఎముకల వైద్యులు డాక్టర్ హేమంత్, లాప్రోస్కోపిక్ సర్జన్ జి.శ్రీనివాస్ , స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ అలీనా శాంతి రోగులను పరీక్షించారు. నేతాజీ హాస్పిటల్ వారు ఉచితంగా షుగర్, 2500/ – విలువ కలిగిన ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. రాధా హాస్పిటల్స్ వారు ఈసీజీ ,రక్త పరీక్షలు ఉచితంగా అందించారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా వారందరికీ టానిక్స్ ,మందులు ఉచితముగా అందించటం జరిగింది . యస్.యస్. ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 100మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత మాట్లాడుతూ క్రాంతి విద్యాలయం చదువులతో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సోమశేఖర్ ,వెంకటరెడ్డి, నరసారెడ్డి, జిందా ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, క్రాంతి విద్యాలయం అధ్యాపక బృందం ,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంఈఓపై ఉపాధ్యాయుడి దాడి

- మధ్యాహ్నం సంతకం ఉదయాన్నే చేస్తున్న ఉపాధ్యాయుడు.
- గమనించి ప్రశ్నించిన ఎంఈఓఉపాధ్యాయుడు శంకర్ కర్రతో దాడి
- ఉపాధ్యాయుడిపై పోలీసులకు ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు





**ఇల్లందు, నవంబర్ 14, ప్రజాజ్యోతి:** సాధారణంగా విద్యార్థులు చదువులో వెనుకబడి ఉండి, చదువు పట్ల ఆసక్తి లేని వారిపై ఉపాధ్యాయుడు గట్టిగా మందలించడం అవసరమైతే ఒక దెబ్బ కొట్టడం సహజమే. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే ఒక తప్పు చేస్తే దానిని గమనించి ప్రశ్నించిన ఎంఈఓపై సదరు ఉపాధ్యాయుడే దాడి చేసిన ఘటన శుక్రవారం ఇల్లందులో జరిగింది. ఇల్లెందు మండల విద్యాశాఖ అధికారి, సుభాష్ నగర్ హైస్కూల్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఉమాశంకర్, ఉపాధ్యాయుడు శంకర్ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టర్ లో మధ్యాహ్నం సంతకం ఉదయాన్నే చేయడం జరిగింది. దానిని గమనించిన ఎంఈఓ ఇలా ఇష్టానుసారంగా సంతకాలు చేయడం సరికాదని ఉపాధ్యాయుడు శంకర్ ను ప్రశ్నించాడు. దీంతో కోపోద్రోకుడైన ఉపాధ్యాయుడు శంకర్ యంఈఓ ఉమా శంకర్ పై బూతులు తిడుతూ కర్రతో దాడి చేయడంతో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కింద పడిపోయిన ఎంఈఓను మరల దాడికి ప్రయత్నించగా ఉపాధ్యాయులంతా వచ్చి దాడిని ఆపారు. వెంటనే ఎంఈఓను ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. దాడికి సంబంధించి ఎంఈఓ ఉమా శంకర్ ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు శంకర్ పై చర్యలు తీసుకోవాలంటూ ఎంఈఓ ఉమాశంకర్ డిఇఓకు సైతం ఫిర్యాదు చేయడం జరిగింది.

**గత చరిత్ర వివాదాస్పదమే?**

ఉపాధ్యాయుడు శంకర్ ప్రవర్తన వివాదాస్పదమేనని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. మండలంలోని మాణిక్యరం పాఠశాల నుంచి బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుబడడం, టేకులపల్లి మండలంలో ఓ మహిళ పిఈటిపై సైతం దాడి చేసిన ఘటనలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే పాఠశాలలో విద్యార్థులను సైతం దండిస్తుండడంతో తల్లిదండ్రులు సైతం ఉపాధ్యాయుడిని మందలించేందుకు వచ్చిన క్రమంలో తల్లిదండ్రులకు తోటి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు సర్ది చెబుతున్నట్లు సమాచారం. విద్యార్థుల సైతం ఉపాధ్యాయుడు ప్రవర్తనపై పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు విద్యార్థులే పేర్కొంటుండడం గమనార్హం. ఉపాధ్యాయుడు ప్రవర్తనపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తడం గమనార్హం. ఎంఈఓపై కర్రతో దాడి చేస్తున్న సమయంలో ఎంఈఓ చేయి అడ్డు పెట్టకపోతే తలకు బలమైన గాయాలయ్యేవని తోటి ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు ప్రవర్తన వివాదాస్పందమేనని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు. ఏది ఏమైనా ఉపాధ్యాయుడిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఉపాధ్యాయులు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

**ఉపాధ్యాయుడిని కాపాడేందుకు ప్రయత్నాలు..?**

మండలంలోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ యం గా విధులు నిర్వహిస్తూ మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్న ఉమా శంకర్ పై అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శంకర్ ముందస్తుగా రిజిస్టర్ లో సంతకం చేసిన విషయంలో గమనించి ప్రశ్నించిన ఎంఈఓ పై కర్రతో దాడి చేయడం జరిగింది. ఈ ఘటనలో ఉపాధ్యాయుడు శంకర్ ను కాపాడేందుకు కొందరు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సదరు ఉపాధ్యాయుడు గతంలో పనిచేసిన పాఠశాలలో సైతం తోటి ఉపాధ్యాయులతో ఇదే వ్యవహార శైలిని కొనసాగించినట్లు ఆరోపణలు లేకపోలేదు. మండల విద్యాశాఖ అధికారిపై ఉపాధ్యాయుడు దాడి చేసిన ఘటనలో ఆ ఉపాధ్యాయుడిని కాపాడేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు షురూ చేసినట్లు సమాచారం. ఇలా ఎంఈఓ పై దాడి చేసిన ఉపాధ్యాయుడు వెనుకేసుకొదాడి చేసిన ఉపాధ్యాయుడు వెనుకేసుకురావడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్లో ప్రారంభమైన జిల్లాస్థాయి ఆర్చరీ సీనియర్, జూనియర్ ఎంపికలు



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అర్చరి జూనియర్స్, సీనియర్స్ ఎంపికలను పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ లో శుక్రవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ అశోక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావుఅర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి లు పాల్గొనగాజిల్లా స్థాయి గిరిజన ఆర్చరీ సెలెక్షన్ ను డిప్యూటీ డైరెక్టర్ టి డబ్ల్యూ అశోక్ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు, మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలో బాలురకు, బాలికలకు స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నాయని, అందులో విలువిద్యలో రాణించేందుకు మంచి శిక్షణ ఇస్తున్నారని. జిల్లాలోని గిరిజన విద్యార్థులకు విలువిద్యలో రాణించేందుకు కృషి చేయాలని,ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్, ఏఎస్ఓ వెంకట్ నారాయణ, హెచ్ ఎం బి శంకర్ నాగేశ్వరరావు, రాంబాబు, పిడి బాలసుబ్రమణ్యం, అంజయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో రాణించిన మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థి



**బూర్గంపహాడ్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామం లో గల మహాత్మ జ్యోతిభా పూలే స్కూల్ (భద్రాచలం) విద్యార్థి బి.రేవంత్ బోనకల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రాణించాడు.అండర్ 17 బాలుర అథ్లెటిక్స్ విభాగంలో బి.రేవంత్ 100 మీటర్ పరుగు పందెంలో మొదటి బహుమతి, 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి, లాంగ్ జంప్ లో మొదటి బహుమతితో ప్రతిభ కనబరిచాడు.ఈ మూడు భాగాల్లో మెరుపుగా రాణించిన వారిని ఇండివిజువల్ చాంపియన్షిప్ గా సత్కరించారు. ఈవెంట్లలో ప్రతిభ కనబరిచినందుకు ప్రిన్సిపల్ శ్రీనివాస్, పిడి రాము, పిఈటి తులసిరామ్ లను అభినందించారు.

## బాలలు బావి భారతావని స్వప్నాలు

- ఆకట్టుకుంటున్న బాలల సంస్కృతిక, ఆటల పోటీలు



**ఇల్లెందు, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** బాలలు భావి భారతావని స్వప్నాలని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, యాదగిరి రాంబాబు ఆర్వపల్లి రాధాకృష్ణ లు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకోని ఘనంగా వేడుకలను నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని చెడుకు బాలలు దూరంగా ఉండాలని, అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్ కు దూరంగా విద్యార్థులు ఉండాలని సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబల్లోజు వెంకన్న, కంది గోపి, నాగరాజు, రాము, అజిత్, వీరన్న, సాగరిక, యాస్మిన్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో



**బూర్గంపహాడ్,నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** మండలంలోని పోలవరం ప్రాథమిక పాఠశాలను డీఈవో నాగలక్ష్మి శుక్రవారం సందర్శించారు.విద్యార్థుల ప్రతిభ, పాటవాలు,బాలల దినోత్సవం సందర్భంగా ఆంగ్లంలో ప్రసంగాన్ని పరిశీలించి అభినందించారు.ఉపాధ్యాయుల బోధన విధానాలు, విద్యార్థుల పురోగతి పట్ల చూపుతున్న కృషిని ప్రశంసించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్,మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ,ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాని పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత,విద్యా నాణ్యత మెరుగుదలకు తీసుకున్న చర్యలను అభినందించారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ సారపాక పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు విని పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈఓ యదు సింహరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని హెచ్ దూదా, సీనియర్ ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ,ఏఏపీసీ చైర్ పర్సన్ చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం





**ఇల్లందు, నవంబర్ 14, ప్రజాజ్యోతి:** మత్స్యకారులందరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ధనియాలపాడు గోపాలరావు చెరువులో ఎమ్మెల్యే చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మత్స్యశాఖ అధ్వర్యంలో 100 శాతం రాయితీతో అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకార సోసైటీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పెద్ద చెరువులకే కాకుండా చిన్న చిన్న కుంటలకు కూడా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకం ద్వారా సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్, సీనియర్ అసిస్టెంట్ నూరుద్ధిన్, సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు జోగ బుచ్చయ్య, గోపాలరావు చెరువు మత్స్యశాఖసహకార సంఘ సభ్యులు ఇర్ప పోతురాజు, బర్ల రామ్మూర్తి, పెనబోయన హనుమంతు, అలెం కృష్ణ, నాయకులు బండి ఆనంద్, పూనెం శ్రీ రాములు, పోటు రవి తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన శస్త్ర చికిత్సలు నిలయం మీమ్స్ హాస్పిటల్

- డాక్టర్ గురుతేజ ఆధ్వర్యంలో వెన్ను పూసకీ ఆపరేషన్ విజయవంతం









**భద్రాచలం టౌన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** భద్రాచలం వైద్యరంగ చరిత్రలోనే అరుదైన శస్త్ర చికిత్సను మీమ్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ గురు తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న 45 ఏళ్ల రోగికి విజయవంతంగా వెన్నుపూస ఆపరేషన్ నిర్వహించి మరో అరుదైన ఘనతను మీమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గురుతేజ సాధించారు. దీనికి సంబంధించి వివరాల ప్రకారం పక్క రాష్ట్రం ఛత్తీస్గఢ్ కి చెందిన భవిత సింగ్ 45 సంవత్సరాలు,గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని మహా నగరాలకు వెళ్లి కార్పరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వెన్ను పూస సమస్య తీరకపోవడంతో భద్రాచలం పట్టణంలోని మీమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గురుతేజను సంప్రదించారు.ముందుగా భవిత సింగ్ ఎం ఆర్ ఐ స్కాన్ చేపించగా వెన్నుపూసలో కండ పెరగడంతో నాడిపై ఒత్తిడి ఏర్పడి తీవ్రమైన నొప్పి రావడంతో పాటు రోగి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని డాక్టర్ గురు తేజ గుర్తించారు. అనంతరం రోగి సమస్యను శాశ్వత పరిష్కారంగా శాస్త్ర చికిత్సకు పూనుకున్నారు. సుమారు మూడు గంటల శాశ్వత పరిష్కారంగా శ్రమించి వైద్యనిపులు డాక్టర్ గురు తేజ విజయవంతంగా ఆపరేషన్ని నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం నెమ్మదిగా కోలుకున్న భవిత సింగ్ సాధారణ స్థితికి చేరుకొని తాను మునుపటి జీవితాన్ని పొందారు. మహానగరాల్లో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్లో సాధ్యం కానీ ఆర్థోపెటిక్ వెన్నుపూస ఆపరేషన్ని ఏజెన్సీ ప్రాంతం ఐనా భద్రాచలంలోనే విజయవంతంగా నిర్వర్తించడం పట్ల భవిత సింగ్ కుటుంబ సభ్యులతో పాటు మీమ్స్ ఆసుపత్రి, వైద్యులను అభినందించారు . డాక్టర్ ఆది మోహన్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న మీమ్స్ ఆసుపత్రిలో ఇప్పటికే ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలతో పాటు అత్యాధునికమైన వైద్యాన్ని అందిస్తు, వీటితో పాటు బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ నందు కిడ్నీ డయల్సిస్ సెంటర్ను సైతం ప్రారంభించడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలను అందిస్తున్నారు. అంతే కాకుండ శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ నందు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించటం,నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా నిలిచిన భద్రాచలం పట్టణంలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని మీమ్స్ హాస్పిటల్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అందించటం పట్ల డాక్టర్ ఆది మోహన్ రావుని ఈ ప్రాంత ప్రజలు ప్రజాప్రతినిధులు,ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా చాచా నెహ్రూ జయంతి

- ♦ విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్.




**జూలూరుపాడు నవంబర్ 14 ప్రజా జ్యోతి :** జూలూరుపాడు ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు నెహ్రు గారి చిత్రపటానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించి విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్ నిర్వహించి నెహ్రూ గారి గొప్పతనాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు ఆయన దేశం కోసం చేసినటువంటి సేవలను గుర్తించి ఆయనకు వచ్చిన ప్రపంచ శాంతి అవార్డులను విద్యార్థులకు తెలియజేశారు ఆయన చేసిన ఉద్యమాల్లో ఆలిన ఉద్యమం ఎంతో గొప్పదని కొన్నియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పెద్దమ్మ తల్లికి పంచామృతాభిషేకం





**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మతల్లి అమ్మవారికి ప్రతి శుక్రవారం మాదిరిగా ఆలయ అర్చకులు ఘనంగా పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు, ముందుగా ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి జన్మస్థలం వద్ద పసుపు, కుంకుమ, గాజులు హారతి సమర్పించిన అనంతరం ఆలయంలోని అమ్మవారి మూల విరాట్ కు పంచామృతములతో ఘనంగా పంచామృతాభిషేకం నిర్వహించి పంచ హారతులు, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం ,తదితర పూజలు నిర్వహించారు. భక్తు లు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ రజనీకుమారి, ఆలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పలువురు ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆదివాసి చట్టాలను అమలు చేయాలి: చంద్రయ్య దొర



**గుండాల. ప్రజా జ్యోతి 14.** ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు రమణ బాబు ప్రకటన విడుదల చేశారు ఈ సమావేశంలో చంద్రయ్య దొర ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చట్టాలపై అవగాహన కల్పించారని ఈ సందర్భంగా మండలంలో గిరిజనేతర వలసలు పెరుగుతున్నాయని వలసలు వచ్చిన కొంతమంది భూములను అధిక రేట్లు కొనుగోలు చేసి చట్టాలకు విరుద్ధంగా బౌలాంతస్తులు కడుతున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు వన్ ఆఫ్ సెవెంటీ తర్వాత వచ్చిన గిరిజనేత రా లంబాడీలను వలసలు వస్తున్నా గానీ అధికారులు పట్టించుకోవడంలేదని మాట్లాడినట్టు ఆ ప్రకటనలో తెలిపారు చట్టానికి విరుద్ధంగా ఉన్న భూములను ప్రభుత్వం ఆధీనం చేసుకోవాలని అధికారులు గిరిజన సమస్యలపై స్పందించి చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆ ప్రకటనలో కోరారు ఈ కార్యక్రమంలో పెండేకట్ల మహేష్ గుగ్గిల సుధాకర్ ఎల్లం కిరణ్ పూణెం వసంత్ జఫ్ఫా సుధాకర్ తాటి ప్రభాకర్ చీమల ప్రశాంత్ అశోక్ తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చెయ్యొద్దు: మానాల వెంకన్న




**గుండాల. ప్రజాజ్యోతి.** విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయొద్దని గుండాల ఆర్య వైశ్య అధ్యక్షులు వ్యాపారవేత్త మానాల వెంకన్న అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఉపాధ్యాయులు తనను పాఠశాలకు సౌండ్ సిస్టమ్. కావాలని కోరడంతో బాలల దినోత్సవ సందర్భంగా వితరణ చేశారు ఉపాధ్యాయులు కోరిన వెంటనే పాఠశాలకు బహుకరించడంతో మానాల వెంకన్నను ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు అనంతరం నా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతోపాటు చెడు ఆడవాళ్లకు దూరంగా ఉండాలని తద్వారా ప్రయోజకులు అవుతారని ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన అన్నారు సిపిఎస్ పాఠశాలకు సైతం తన వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు గ్రామస్తులు వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రావణ్ కుమార్ మానాల ప్రభాకర్ థౌడ్యెట్టి నాగరాజు రాంబాబు తాటికొండ వీరన్న శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాచా నెహ్రూ జయంతి

- బాలల దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయులు





**చంద్రుగొండ,నవంబర్, 14 ప్రజా జ్యోతి :** భారత తొలి ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పలు విద్యార్థులు కలెక్టర్లు, డీఈవో, ఎంఈవో, పీడీల వేషధారణలతో అలరించారు బాలల దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లల కోసం ఆటలు, డ్రాయింగ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు వంటివి నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ మధుమేహ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 14 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ఏ సి ఎం ఓ ఎం.ఉష అధ్యక్షతన శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహ వ్యాది పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా ఏ సి ఎం ఓ ఎం.ఉష మాట్లాడుతూ... మధుమేహం వ్యాధి నియంత్రణకోసం కృత్రిమ ఇన్సులిన్ ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజున ప్రతీ ఏడాది ప్రపంచ మధుమేహ దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్క మధుమేహ రోగులకు ఆ వ్యాధి గురించిన పూర్తి అవగాహన ఉండటం చాలా ముఖ్యమని తద్వారా శరీరంలో చెక్కర స్థాయిలు పెరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొన వచ్చునని తెలిపారు. అనంతరం హెల్త్ డాక్టర్ లలిత, యూ పి హెచ్ సి మెడికల్



ఆఫీసర్ డాక్టర్ రాకేశ్ లు మధుమేహ వ్యాధి రావటానికి గల కారణాలు, లక్షణాలు, చికిత్స, నివారణా మార్గాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి వై.పి ఎం పి బొశ్వంత్ అవినాష్, వెల్ఫేర్ ఆఫీసర్ ఖలీల్ అహ్మద్, మట్రొన్ మిస్ శాలే ఇతర వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బరితెగించిన ఇసుక మాఫియా

**టేకులపల్లి,నవంబర్14, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేసే మాఫియా బరితెంగిపు చర్యలకు పాల్పడ్డారు.టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి సెక్షన్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్(ఎఫ్బీవో)తన సిబ్బందితో కలిసి శుక్రవారం బొమ్మనపల్లి రేంజ్ లో గస్తీకస్తున్న క్రమంలో కొండగులబోడు సమీపంలోని ఫారెస్ట్ ఏరియా నుంచి ఓ ట్రాక్టర్ ఇసుక తో వస్తున్న వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు అప్పి వివరాలు అడిగారు.డ్రైవర్ వద్ద ఎటువంటి కాగితాలు లేనందున ఆ ట్రాక్టర్ను కొత్తగూడెం రేంజ్ ఆఫీస్ కి తరలించే ట్రాక్టర్ ను ఎక్కి కూర్చున్న బీట్ ఆఫీసర్ పై ట్రాక్టర్ డ్రైవర్ దాడి యత్నించారని ఆయన పేర్కొన్నారు.బీట్ ఆఫీసర్ విధులకు ఆటంకం కలిగించి ట్రాక్టర్తో గుద్ది చంపుతా అంటూ బెదిరించి ట్రాక్టర్ తీసుకొని పారిపోయారు అని తెలిపారు.ఫారెస్ట్ అధికారి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ ధారావత్ చిన్న అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తు అధికారులపై దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

♦ జవహర్ విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట, నవంబర్ 14,ప్రజాజ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ విద్యాలయంలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా (బాలల దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ చిత్రలేఖనం తెలుగు ఇంగ్లీష్‌లలో రీడింగ్ స్కిల్స్ కు సంబంధించి ప్రత్యేకంగా ప్రోగ్రాంలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు పలువురును ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైతిలి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ పిల్లలపై ఎంత మక్కువ చూపించేవారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు శ్రీమతి భారతి దేవి, కరస్పాండెంట్ ఇనుగంటి ప్రవీణ్, పలువురు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం

♦ దమ్మపేటలో ఉత్సాహభరిత సంబరాలు



**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజాజ్యోతి ):** బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అద్భుత విజయం సాధించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , దమ్మపేట మండల బీజేపీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. దమ్మపేటలోని వైఎస్సార్ విగ్రహం సెంటర్ వద్ద బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ కార్యకర్తలు విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీహార్ ఫలితాలు భారత రాజకీయాల్లో మళ్లీ బీజేపీ ప్రభావాన్ని చాటాయని, అదే జోరు త్వరలో తెలంగాణలో కూడా కనిపించబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. శక్తివంతమైన నాయకత్వంతో ప్రధాని శ్రీ నరేంద్ర మోడి మార్గదర్శకత్వంలో పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు, తంబళ్ల రవి, నాగరాజు, విశ్వేశ్వరరావు, పసుమర్తి పుల్లారావు, గ్రంధి రాఘవేంద్ర గుప్తా, దారా నాగేశ్వరరావు, చెన్నురామారావు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరాస్టీల్ సెంటర్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే

♦ అంగన్వాడి సెంటర్లో పండుగ వాతావరణం



**కొత్తగూడెం,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ డే వేడుకలు శుక్రవారంనాడు హర్షోల్లాసాల మధ్య జరిపారు. కిన్నెరాస్టీల్ సెంటర్ ప్రాంగణం చిన్నారుల కిలకిలారాగాలతో సందడిగా మారింది.చిన్నారులు తమ టీచర్లకు పాటలు, కవితలు,చిన్న చిన్న స్కిట్స్‌తో శుభాకాంక్షలు చెప్పిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. చేతులతో చేసిన చిన్న కార్డులు, పువ్వులు అందజేస్తూ టీచర్లపై ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు.పిల్లల అమాయకపు ఆటపాటలు టీచర్ల ముఖాల్లో చిరునవ్వులు పూయించాయి.ఈకార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన తల్లులు తమపిల్లల ప్రదర్శనలపై ఆనందం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లల్లో వచ్చిన మార్పులను గుర్తు చేసుకుంటూ టీచర్ల సేవలను ప్రశంసించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న చుంచుపల్లి సెక్టార్ సూపర్వైజర్ సీత టీచర్ల సేవలను కొనియాడుతూ, చిన్నారుల మానసిక శారీరక అభివృద్ధిలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని అన్నారు. పిల్లలను ప్రేమతో మలిచే అంగన్వాడీ టీచర్లు కుటుంబానికి రెండో ఆశ్రయం వంటివారని పేర్కొన్నారు.చిన్నారులకు మిఠాయిల పంపిణీతో వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో కిన్నరస్టిల్,వెంకటేశ్వర కాలనీ రామాంజనేయకాలనీ టీచర్లు గున్నమ్మ,రజిని,సావిత్రి, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహన్ని నిర్లక్ష్యం చేయవద్దు

♦ వ్యాయామం చేయకపోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుంది... డా. రాందాస్ వైద్యాధికారి వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**అశ్వారావుపేట, నవంబర్ 14,ప్రజాజ్యోతి:** మధుమేహాన్ని నిర్లక్ష్యం చేయవద్దని డయాబెటిస్ పై అవగాహనతో ఉండాలని జీవన శైలిలో, ఆహారంలో మార్పులు అవసరమని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. మధుమేహం దినోత్సవం సందర్భంగా స్థానిక ముస్లిం మైనారిటీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధుమేహంపై అవగాహన కల్పిస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ మధుమేహం పెరగడానికి మానసిక ఒత్తిడి కూడా ఒక ప్రధాన కారణమని పని ఒత్తిడి, గృహ ఉద్రిక్తతలు, సోషల్ మీడియా ప్రభావం కారణంగా కూడా ప్రజల మానసిక ఆరోగ్యం క్షిణిస్తుందన్నారు. మధుమేహాన్ని ఆరంభంలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే అదుపులో ఉంటుందని లేకపోతే శరీర అవయవాలను పాడు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నాలుగు నెలలకు ఒకసారి అయినా షుగర్ టెస్ట్ చేయించుకోవాలన్నారు. వ్యాయామం వ్యాయామం చేయకపోవడం వల్ల కూడా శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుందని ప్రస్తుత కాలంలో ఇన్సూరెన్స్ నిరోధకత చిన్నవయసులోనే సంభవిస్తుందన్నారు దీనివల్ల శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుందని చాలా సందర్భాల్లో ప్రజలకు ప్రారంభ లక్షణాల గురించి తెలియదన్నారు. ఆహారంలో జాగ్రత్తలు తీసుకుంటూ మంచి కూరగాయలు, పండ్లను ఆహారంలో చేర్చుకొని మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటే మధుమేహాన్ని జయించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఎమ్ ఎల్ హెచ్ పి స్రవంతి, స్టాఫ్ నర్స్ వసంత, ఆశ కార్యకర్త అన్నపూర్ణ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిపై ఎమ్మెల్యే జారె సమీక్ష



**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** దమ్మపేట అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు దగ్గరగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జారె, బుధవారం సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ రహదారులు మరింత సురక్షితంగా, సుందరంగా ఉండేందుకు రూపొందించిన ఈ కీలక ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దమ్మపేటలో పర్యటించిన ఎమ్మెల్యే, లైటింగ్ పోల్స్ ఏర్పాటు, ఫౌండేషన్, వైరింగ్, ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్లు, కంట్రోల్ సిస్టమ్, కేబుల్స్ నాణ్యత వంటి ముఖ్య అంశాలపై ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఆలస్యాలకు కారణాలు అడిగి తెలుసుకుంటూ, పనులు ప్రక్క దారి పడకుండా వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. "ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి పైసా ప్రజల డబ్బే. నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండరాదు. బాధ్యతతో పనులు చేయాలి" అని ఎమ్మెల్యే జారె అధికారులను హెచ్చరించారు. సాంకేతిక అంశాలను కూడా స్వయంగా పరిశీలించి, లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. రాత్రివేళ వెలుతురు సమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని, ప్రాజెక్టు పూర్తికాగానే దమ్మపేట మరింత సురక్షితంగా, ఆధునికంగా మారుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే, వీధుల వెలుతురు, కాలనీల్లో లైట్ల కొరత, రోడ్డు భద్రత వంటి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా పనులు పరిశీలించడంపై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు. గత కొంతకాలంగా దమ్మపేటలో రహదారులు, డ్రైనేజ్, విద్యుత్ మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని అధికారులు తెలిపారు. సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పూర్తికాగానే పట్టణం మరింత ఆధునిక రూపాన్ని సంతరించుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యుత్ శాఖ సిబ్బంది మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జారే

♦ నేటి బాలలే రేపటి మార్గదర్శకులు! – చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే- జారే





**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** దమ్మపేట,ములకలపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చిన్నారుల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అంటూ, వారికి సురక్షితమైన, ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. తదుపరి ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదలకు, నాణ్యమైన విద్య అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యా రంగ అభివృద్ధికి 'నేను సైతం చేయూత' కార్యక్రమం ద్వారా ఇప్పటికే పలు పాఠశాలల విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఏరియా లో 'డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0'

- ప్రారంభించిన ఏరియా జీఎం షాలేం రాజు




**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 14 – ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు, సింగరేణి, బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా జి.వి.టి.సి ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... గతంలో మాజీ సింగరేణి ఉద్యోగులు జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ కొరకు అనేక పర్యాయాలు నెట్ సెంటర్ లలో తిరుగుతూ అనేక ఇబ్బందులు గురయ్యారని వారి యొక్క అవసరార్థం, ప్రస్తుతం పెన్షనర్స్ వారి లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ ను వారి స్మార్ట్ ఫోన్లలో చేసుకొనుటకు వెసులుబాటు ను కలిగిస్తూ డిజిటలైజేషన్ యాప్ ను డెవలప్ చేసిన సీఎంపిఎఫ్ మరియు వారి సంబంధిత బృందానికి సింగరేణి మాజీ ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎంపిఎఫ్ సంబంధిత వారు ఈ డిజిటలైజేషన్ యాప్ లో ఎలా జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలో పవర్ ప్లాంట్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తారని ప్రతి ఒక్కరు వారి సలహాలను సూచనలను తీసుకొని వారి యొక్క జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ లను వారి ఫోన్ లలోనే చేసుకొని వారి ఇబ్బందులను తొలగించుకోవాలని ఈ సందర్భంగా హాజరైన మాజీ సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా ఉన్నాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క పెన్షన్ కు సంబంధించిన ఓటిపి వస్తుందని ఆ ఓటిపిని మాకు తెలిపినట్లైతే మేము అప్డేట్ చేసి మీకు జీవన్ ప్రమాణం లైఫ్ సర్టిఫికెట్ చేపిస్తామని ఎవరైనా చెప్పినట్లే అలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సంబంధిత సీఎంపిఎఫ్ కార్యాలయముకు వెళ్లి సంప్రదించలని కానీ అటువంటి ఫోన్ కాల్స్ కు స్పందించి వారి యొక్క బ్యాంకు ఖాతాలలోని నగదును కోల్పోవద్దని తెలియజేశారు . అనంతరం సీఎంపిఎఫ్ సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించి తెలియజేశారు, అలాగే హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులు ఇప్పటివరకు జీవన్ ప్రమాణ్ చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి ఈ యాప్ ద్వారా సింగరేణి మరియు సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు మాజీ ఉద్యోగుల మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ డిజిటలైజేషన్ లను విజయవంతంగా అప్డేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్తో పాటు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి. నరసింహారావు, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, మేనేజర్ జి.వి.టి.సి లక్ష్మణ్, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి.మురళి, మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ గనుల / డిపార్ట్మెంటల్ సంక్షేమ అధికారులు, సంబంధిత సిబ్బంది, కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ అధికారులు & సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే " మెగా జాబ్ మేళా ను సద్వినియోగపరచుకోవాలి



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 14 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం లో ఆదివారం "మెగా జాబ్ మేళా" కార్యక్రమమును కొత్తగూడెం క్లబ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు జరుగునుందని, ఈ జాబ్ మేళా కార్యక్రమము కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కావున కొత్తగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుద్యోగ యువత, కార్మిక కుటుంబ వారసులు ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై వారి జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకొని రావాలని కొత్తగూడెం ఏరియాఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ నాయకులతో కలిసి తెలిపారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది

- నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి
- జారే అన్న నేతృత్వంలో ప్రచారం చేసి విజయం సాధించాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**చంద్రుగొండ,నవంబర్, 14 ప్రజా జ్యోతి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అశ్వరావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫజల్ బక్షి అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫజల్ బక్షి మాట్లాడుతూ... రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని మనస్ఫూర్తిగా దీవించారన్నారు. దానికి నిదర్శనమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనకు నిదర్శనమే ఈ ఉప ఎన్నిక విజయమన్నారు. నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రహమత్ నగర్ డివిజన్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఉప ఎన్నిక విజయం కోసం నియోజకవర్గంలోని ముఖ్య అనుచరులం ఎమ్మెల్యే వెంట నడుస్తూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రహమత్ నగర్ లో 6025 ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. ఈ విజయంలో చంద్రుగొండ మండలంలోని మరి కొంతమంది యువ నాయకులు, కూడా పాల్గొని ప్రచారం నిర్వహించి నవీన్ యాదవ్ గెలుపులో పాల్పంచుకోవడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోత్ బోజ్యానాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సారెపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, మండల నాయకులు సంకా శంకర్, ఆర్కే, బీ కోటేశ్వరరావు, బుంగ శ్రీను, ఎస్కే ఇమ్రాన్, ఎస్కే వసీం, బడుగు కృష్ణవేణి, బన్నె నాగరాజు, ఇస్లావత్ రుక్మిణి, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## సిద్దెల రవి కి ఉత్తమ లెక్చరర్ అవార్డు




**భద్రాచలం టౌన్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ):** మైనార్టీ గురుకుల సొసైటీ అందిస్తున్న జాతీయ విద్య దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా స్థానిక భద్రాచలం మైనారిటీ గురుకులంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే, తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కామర్స్ లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ విద్యావేత్త , అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డ్ గ్రహీత సిద్దెల రవి కి 2025 ఉత్తమ లెక్చరర్ (బెస్ట్ లెక్చరర్) అవార్డు అందుకున్నారు.విధుల పట్ల అంకితభవం, చక్కని క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులతో మమేకమై సరళమైన మార్గంలో పాఠాలు బోధిస్తూ, విధులలో చేరిన నాటి నుండి వంద శాతం ఉత్తీర్ణత అందించడంతో పాటు, తల్లిదండ్రులతో స్నేహ సంబంధం పెంచుకుంటు ప్రతి సంవత్సరం కొత్తగా విద్యార్థులను అడ్మిషన్ చేయించడంలో కీలక పాత్ర పోషించి, అన్ని విషయాల్లో సొసైటీ సెక్రటరీ మరియు అధికారుల ఆదేశాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్న కాలేజీకి, మంచిపేరు ,గుర్తింపు రావడంలో చేసిన కృషికి గాను, తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీ సెక్రటరీ ఆదేశాల మేరకు 2025 మైనారిటీ డే మరియు 2025 జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ లెక్చరర్ అవార్డు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు మునాఫ్, సెక్రటరీ జానీ, అబ్దుల్ రహమాన్, వజీర్, బాబా అబ్దుల్లా, భాజీ, మహమూద్, దావూద్, గౌస్ పాషా, రఫీ, హస్సేన్, తల్లిదండ్రులు , లెక్చరర్స్ , టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సిద్దెల రవి కి శుభాకాంక్షలు తెలిపారు.తమ సేవలను గుర్తించి, ఈ అవార్డు అందించిన సెక్రటరీ షఫీ ఉల్లా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవ రావు, ప్రాంతీయ స్థాయి పర్యవేక్షకులు (ఆర్ ఎల్ సి) ఏం జే అరుణ కుమారి, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య లకు సిద్దెల రవి తన వినమ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## ఐకెపి వివో ఏ లకు ప్రభుత్వ ఇస్తామన్న 20 వేలు రూపాయలు ఇవ్వాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** ఐకెపి వివో ఏ లకు ప్రభుత్వం ఇస్తామన్న రూ 20000 రూపాయలను తక్షణమే ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, వివో ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు, శుక్రవారం పాల్వంచలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన వివోఎ ల జిల్లా నాలుగో మహాసభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఐకేపీ వివోఏలకు ప్రభుత్వ ఇస్తానన్న 20 వేల రూపాయలు ఇవ్వాలని ,పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేసి,అదనపు పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు, గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న వివో ఏ _ ల పట్ల ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని మూడు నెలలుగా పెండింగ్ లో పెడితే వివోఏలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు.వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా,జీవోలో లేని పనులు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంఘాలు ఏర్పాటు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.వివిధ రకాల యాప్ లను తీసుకువస్తూ అదనపు పని భారాలతో వివోలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు,.ట్యాబ్ నెట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా సాంకేతిక పనులు ఏ విధంగా చేయాలన్నారు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు వివోఏలకు ఇచ్చే వేతనానికి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. వివో ఏ లకు ఇచ్చే 5,000 వేతనానికి,ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల అమలు, ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వివోఎల కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా,ఆరోగ్య భీమా కల్పించలని ,అర్హులైన వివో ఏ లకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని ,లోకాస్ యాప్ ను ,ఉల్లాస్ యాప్ లను రద్దు చేయాలని ,వివో ఏల జీతాలు వారి ఎకౌంట్లోనే వేయాలని, జాబ్ చాట్ పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు ఐకెప వివో ఏ జిల్లా మహాసభ అధ్యక్షులు జిలకర పద్మ,, కార్యదర్శి కృష్ణవేణి, కోశాధికారి చంద్రలీలా , ఉపాధ్యక్షులుగా నాగరాజు, దుమ్ముగూడెం . నుండి రాము, అల్లపెల్లి నుంచి రోజా, పాల్వంచ సహాయ కార్యదర్శులుగా వేంకట లక్ష్మి, భద్రాచలం చంద్రకళ, చర్ల.కుమారి ,సుల్తానా ఇల్లందు మొత్తం23 మందితో కమిటీ నీ ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి కె సత్య ,నాగేశ్వరరావు, నాగేంద్రమ్మ ,రమాదేవి, నాగమణి ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో ఉత్సాహభరిత బాలల దినోత్సవం

### ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు






**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల న్యూ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేకంగా ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులను చేపట్టి పాఠాలు బోధించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు టీచర్ల పాత్రల్లో నిలబడి పాఠాలు వివరించగా, సహ విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. తరగతి గదులన్ని నవ్వులు, సందడి, వినూత్న ప్రయత్నాలతో కళకళలాడాయి. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకుని బోధించిన తీరు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం విద్యార్థులకు కొత్త అనుభవాన్ని అందించడమే కాకుండా నాయకత్వ గుణాలను పెంపొందించిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. బాలల దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వైభవంగా నిర్వహించారు. చిన్నారులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని పాఠశాల వేదికపై సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయభాస్కర్ మాట్లాడుతూ, పిల్లలు భవిష్యత్తుకు పునాది వేసుకునే దశలో ఉన్నారని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. మేనేజ్మెంట్ కళావతి విద్యార్థులను అభినందిస్తూ బాలల దినోత్సవం ప్రతి చిన్నారికి సృజనాత్మకతను వ్యక్తపరచుకునే వేదిక అని చెప్పారు. చివరగా బహుమతి పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, మొత్తం పాఠశాల పండగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారిన ఈ వినూత్న కార్యక్రమం అందరి అభినందలను అందుకుంది.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు




**చర్ల, నవంబర్ 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా చర్లలో విజయోత్సవ సంబరాలను ఆనందోత్సవాలతో టపాసులను కాల్చి హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం దానికి నిదర్శనం అని అన్నారు.ఈ సందర్భగా జూబ్లీహిల్స్ ప్రజలకు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి ,చర్ల నూగుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ , జవాది రవి , ఆవుల పుల్లారావు ,పటేల్ వెంకటేశ్వర్లు ,రుంజ రాజా సత్యనారాయణ ,నాగరాజు, జయ రాము, వెంకటేశ్వర్లు ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, దుర్గం గొల్లగూడెంలో శుక్రవారం సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి.జి.హెచ్. చంద్రకళ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు సమర్పించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్రలో వ్యవహరిస్తూ పాఠశాల కార్యక్రమాలను చేపట్టడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథులుగా అశ్వరావుపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ ఆదినారాయణ, దమ్మపేట మండల ఎంపీడీవో శ్రీ రవీందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. సెల్ఫ్ గవర్నమెంట్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాలతో ముగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో బాలల దినోత్సవ కార్యక్రమం




**చర్ల, నవంబర్ 15: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం తేగడ శ్రీ సరస్వతి విద్యా నికేతన్ నవంబర్ 14 చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కార్టూన్ లైఫ్ గోల్ రోల్స్ థీమ్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. థీమ్ పార్టీలో విద్యార్థిని విద్యార్థులందరూ కార్టూన్స్ డాక్టర్ లాయర్ పోలీస్ వంటి రకరకాల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లిఖిత చిన్ననాటి నుండే లక్ష్యాల్ని నేర్పరుచుకోవాలని అప్పుడే పెద్దయ్యాక వాటిని సాధించగలుగుతారని, అందుకని బాలల దినోత్సవం రోజు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏమవుదాం అనుకుంటున్నారో ఆ వేషధారణలతో రాంప్ వాక్ చేయించడం జరిగిందని, పిల్లలందరికీ కార్టూన్లు అంటే చాలా ఇష్టం అని కొంతమంది విద్యార్థులు కార్టూన్ వేషధారణలో వచ్చి అందర్నీ అలరించారు అని కార్టూన్స్ లో హీరోలు చేసే మంచి పనులను వారితోనే డ్రామా ప్రదర్శన చేయించడం జరిగింది అని ఈ ప్రోగ్రామ్స్ వల్ల చిన్నారుల అందరూ కూడా ఎంతో ఆనందంగా ఎంజాయ్ చేసి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు చిన్నారుల సహాయం



**చర్ల, నవంబర్ 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా గురుదేవ్ విద్యాలయం లో బాలల దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు హెచ్. జీ.వి ప్రసాద్ , అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహ్మణ్యం ,జి.శ్రీనివాస్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ , చర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్య నిర్వహణాధికారి తోకల సురేష్ ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా నిరంతరం మన ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ వంతు పాత్రను పోషిస్తూ ఎండనక వాననకా తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక మన కోసం శ్రమించే చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను , గురుదేవ్ విద్యాలయం ఆయాలను, బస్సు డ్రైవర్లను స్కావెంజర్ ను సుమారు 32 మంది పదో తరగతి చిన్నారులు చిరు సహాయం అందించి ఘనం గా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**చర్ల, నవంబర్ 14: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో విజయ్ కాలనీలో మధుమేహ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారు అందరు తప్పనిసరిగా షుగర్ పరీక్షలు చేయించుకోవాలని మధుమేహ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మందులు వాడుతూ వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటించడం వలన మధుమేహ వ్యాధి ఉన్న ఎటువంటి నష్టం ఉండదు కానీ మధుమేహ వ్యాధి విషయంలో అశ్రద్ధ చేసినట్లయితే శరీరంలో ఉన్న ప్రతి అవయము దెబ్బతినే అవకాశం ఉందని. ముఖ్యంగా మధుమేహ వ్యాధి కళ్ళపై ప్రభావం చూపి డయాబెటిక్ రెటినోపతి, కిడ్నీల మీద డయాబెటిక్ నెఫ్రోపతి లాంటి వ్యాధుల భారీనపడే అవకాశం ఉన్నదని శరీర అవయవాలు నష్టపోయే అవకాశం ఉన్నదని మధుమేహ వ్యాధిని అశ్రద చేయవద్దు అని అన్నారు .ప్రభుత్వ వైద్య శాల లో మందులు అందుబాటులో ఉన్నాయి అని అందరు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్ డాక్టర్ సచిన్, హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ,రామ్ ప్రసాద్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శిరీష,గీత,తులసీ హెల్త్ అసిస్టెంట్ నరసింహ,ధర్మారావు ఆశ కార్యకర్తలు ఉషారాణి,విజయమ్మ పాల్గొన్నారు.

## తేగడ జడ్పీహెచ్ఎస్ లో బాలల దినోత్సవ వేడుక



**చర్ల, నవంబర్ 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం తేగడ జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు ఉపాధ్యాయులు గా పాఠాలు భోదించారు విద్యార్థులు చే సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటలు పాటలతో ఘనంగా బాల దినోత్సవము జరగగా విద్యార్థుల భవిష్యత్తు లో ఉన్నత స్థితికి వెళ్లాలని ఎంఈఓ పరిటాల వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అట పాటలు కూడా భాగం అని క్రమశిక్షణగా శ్రద్ధగా విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయమ్మ ,సురేష్ బాబు ,పీ డి శ్రీను ,అనిల్ , నరేష్ , రాజు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పై ... కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** పాల్వంచ పోలీస్ స్టేషన్ లో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడి చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,వేలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఇందుకు సంబంధించికేసు వివరాలు ఇలా ఉన్నాయి..2021 నవంబరు 26న అర్ధరాత్రి పాల్వంచ ఇందిరా కాలనీకి చెందిన కళానిధి ప్రేమ్ సింగ్ ,అర్ధరాత్రి అనుమతి లేకుండా పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించాడు. ఆ సమయంలో హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ లు విధుల్లో ఉన్నారు.స్టేషన్‌లోకి ప్రవేశించిన నిందితుడు ఎస్ఐ రూమ్ లో టేబుల్‌పై ఉన్న అద్దాలను పగలగొట్టి.. 90వేల రూపాయల ఆస్తి నష్టం చేయడంతోపాటు..సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించాడు. అడ్డుకోవడానికి వచ్చిన కానిస్టేబుళ్లపై సింగ్ చేతిలో ఉన్న కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో రూమ్ డోర్ అద్దం, జిరాక్స్ మిషన్, రెండు కుర్చీలు, ఎస్సై రూమ్ కబోర్డ్, స్టేషన్‌లోని అద్దం, రికార్డు రూమ్‌లోని బీరువా అద్దాలు తదితర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశాడు.హెడ్ కానిస్టేబుల్ హరిబాబుపై వరుసగా రెండు సార్లు కత్తితో దాడి చేయడానికి యత్నించగా తృటిలో తప్పించుకున్నారు. మూడోసారి చేసిన దాడిలో హరిబాబు ఎడమ చేతికి తీవ్ర గాయం అయ్యింది. అనంతరం హరిబాబు, కృష్ణ ప్రసాద్‌లు నిందితుడిని అదుపులోకి తీసుకుని అప్పటి ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.ఈ ఘటనపై అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు మొత్తం ఎనిమిది మంది సాక్షులను విచారించి నిందితుడి నేరం ఋజువైనట్లు తేల్చింది.దీంతో నిందితుడు కళానిధి ప్రేమ్ సింగ్‌కు ఐపీసీ 307 ప్రకారం 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5,000 జరిమానాఐపీసీ 427 ప్రకారం 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2,000 జరిమానా, పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ యాక్ట్ సెక్షన్ 3 ప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ.3,000 జరిమానా విధిస్తూ, అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు వాదించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైసెన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, పిసి జర్పుల రవిలు సహకరించారు

## టీబీ వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- డాక్టర్ దుర్గాభవాని



**పినపాక,నవంబర్ 14(ప్రజాజ్యోతి):** ప్రతిఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ దుర్గ భవాని అన్నారు. మండల పరిధిలోని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య అధికారులు ఆదేశాల మేరకు టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీఓ బట్టు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 కల్లా క్షయవ్యాధి అంతం చేయాలనే కార్యక్రమంలో భాగంగా టీబీపై ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీబీ రహిత సమాజం కోసం అందరూ కృషిచేయాలని కోరారు.క్షయ (టీబీ) ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు.దీనిని పల్మనరీ టీబీ అంటారని తెలిపారు. ఇది ఊపిరితిత్తులతో పాటు, శరీరంలోని ఇతర భాగాలను కూడా ప్రభావితం చేస్తుందని దీనిని ఎక్స్‌ట్రాపుల్మనరీ టీబీ అని పిలుస్తారన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వారికి ప్రభుత్వం పౌష్టిక ఆహారం కోసం సంవత్సరం పాటు ప్రతినెలా ఒక వెయ్యి రూపాయలు అందిస్తుంది అని తెలిపారు. క్షయ వ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవడమే కాకుండాక్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులను అనుసరించి టీబీ సోకిన వ్యక్తులతో సన్నిహిత సంబంధాన్ని పరిమితం చేయాలన్నారు.పోషక ఆహారం తీసుకుంటూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీఓ బట్టు వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, టీవీ ఎక్స్‌రే ఆఫీసర్ సాయి కృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 20 కోట్లు

- బొమ్మనపల్లి పీ టీ ఎం సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విద్యా చందన
- స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ద్వారా విద్యార్థులకు బెల్టులు, టై లు పంపిణీ




**టేకులపల్లి,నవంబర్14, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతుల కల్పనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని అడిషనల్ కలెక్టర్ ఎం.విద్యాచందన అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( పిటిఎం ) సమావేశంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడాతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వారి అవసరాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహిస్తే వారు ఉత్తమ పౌరులుగా, బాధ్యత కలిగిన వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు పొందుతారని చెప్పారు. ప్రభుత్వం పీ టీ ఎం సమావేశాల ద్వారా తల్లిదండ్రుల్లో చైతన్య కలిగించడంతోపాటు, విద్యాపరంగా లోటు పాట్లు, అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) తరపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ ఎం. జ్యోతిరాణిలు స్పాన్సర్ చేసిన బెల్టులు, టై లు, బ్యాడ్జీలను ఈ సందర్భం గా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి, టేకుల పల్లి ఎంపిడిఓ మల్లీశ్వరి,జిల్లా సమ్మిళిత విద్యాశాఖ అధికారి సైదులు, విద్యాశాఖ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, ఎఫ్ ఎల్ ఎన్ సి ఎస్ ఎఫ్ మేనేజర్, సినీ గేయ రచయిత నంద కిషోర్, ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా పరిశీలకులు కార్తీక్, అల్లూరి, పాఠశాల స్థలదాత దోర్నాల మోహన్ రావు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకుడు బుర్ర ధర్మయ్య, నారం దాసు బిక్షమయ్య, పాఠశాల హెచ్ఎం ఉమా, అసిస్టెంట్ జర్పుల పద్మ, రిటైర్డ్ హెడ్మాస్టర్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ ఎం. జ్యోతిరాణి, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, విజయ, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామ పెద్దలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విద్యా చందనకు విద్యార్థులు పూల బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికి పలికారు. మధ్యాహ్న భోజన వంటను, పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న టాయిలెట్స్ నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు.

## ఆదివాసి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- వలస ఆదివాసి గ్రామం పిట్టతోగులో సెంట్రల్ టీం పర్యటన
- ఆదివాసీ గ్రామాలను జనగణన చేయాలన్న ఓఆర్జిఐ అబ్జర్వర్ చంకిత్ కుమార్



**పినపాక,నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** వలస ఆదివాసి గ్రామాలకు కనీస మౌలిక వసతులు కల్పించడం బాధ్యత అని ఓఆర్జిఐ అబ్జర్వర్ చంకిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పినపాక మండలం వలస ఆదివాసి గ్రామమైన పిట్టతోగు గ్రామాన్ని సెన్సెస్ ఆఫీసర్స్ జాయిన్ డైరెక్టర్ జ్ఞాన శేఖర్ తో కలిసి పరిశీలించారు.ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతులను స్వయంగా పరిశీలించారు. సెంట్రల్ టీమ్ ఆధ్వర్యంలో వాగు దాటి రహదారి సౌకర్యం లేకపోవడంతో నడిచి వెళ్లి అక్కడ పరిస్థితులు తెలుసుకున్నారు. అక్కడ తాగునీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం, విద్యా సౌకర్యం లేకపోవడం, పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పినపాక తాసిల్దార్ గోపాల కృష్ణ ను కలిసి అక్కడ విషయాలను పరిస్థితులను వివరించారు. పినపాక మండలంలో జరుగుతున్న జనగణన, ఇంటి గణన కార్యక్రమంలో ఆదివాసి గ్రామాలను సైతం జోడించాలని తెలిపారు. రహదారి సౌకర్యం సైతం లేకపోవడంతో వారి కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు డి సుబ్బరాజు , స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష, కుమారి హరిత, ఏ వినయ్, తిరుపతి, పాల్గొన్నారు.

## బోడు రైతు వేదికలో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, నవంబర్ 14,ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోడు రైతు వేదికలో వరి, మొక్కజొన్న కేంద్రం ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రజా ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మద్దతు ధర అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతులో రైతులు ఏవరు మోసపోవద్దు,అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను ద్రుష్టిలో ఉంచుకోని మొక్కజొన్నకు 2400రూ వరికి 2389రూ వరికి బొనస్ గా 500రూ ప్రభుత్వం అందిస్తుంది. పత్తికి 8110 అందిస్తోంది. దళారులు, కొంతమంది వారి సొంత ధర నిర్ణయించి రైతులు వద్ద కొనుగోలు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీల వారు దళారులతో కుమ్మకై సొంత ధరలు నిర్ణయించి రైతులను నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నట్లుగా నా దృష్టికి వచ్చింది.రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఏ దళారైన వ్యవహరిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖ వారిని ఆదేశించాను. గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతులుకు అవగాహన కల్పించి పంటను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్మేందుకు సలహాలు సూచనలు,అవగాహన కల్పించాలి. కృషి విజ్ఞాన కేంద్రం వారు పొద్దు తిరుగుడు గింజలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పొద్దు తిరుగుడు గింజలు 36 మంది రైతులకు పంపిణీ చేశారు. ఆయిల్ ఫామ్ సాగు అంతర పంటగా మునగ సాగు చేసుకోవాలని తెలిపారు. నూనె గింజల పంటలు సాగు చేయాలని అందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం కోఆర్డినేటర్ భరత్ పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు లక్కినేని సురేందర్, ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, డి ఏ ఓ వి. బాబురావు, ఏడిఏ లాల్ చంద్, తాసిల్దార్ పి. వీరభద్రం, మండల ఏ ఓ అన్నపూర్ణ, హెచ్ ఓ స్రవంతి, ఎస్ఎంఎస్ బి. శివ, శరత్ చంద్ర, ఏఈ ఎచ్. దేవా, ఏ ఈ ఓ ఎస్ రమేష్, ప్రవీణ్ ప్రకాష్‌నాయక్, విశాల, శ్రావణి, భాగ్య, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ చారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.